# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 11-12-2020**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-12-11 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2020-12-12 | 2020-12-13 | 2020-12-14 | 2020-12-15 | 2020-12-16 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.3 | 29.6 | 29.3 | 29.2 | 28.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 17.1 | 16.7 | 16.5 | 18.0 | 18.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 91 | 91 | 89 | 90 | 94 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 52 | 50 | 46 | 49 | 61 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7.2 | 6.8 | 6.5 | 8.1 | 10.5 |
| గాలి దిశ (డిగ్రీ) | 71 | 71 | 79 | 71 | 68 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 5 | 4 | 5 | 4 | 4 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 27-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

గత వారం కురిసిన వర్షాలకు రైతులు నేలలో తేమ ఆరిపోక ముందే రబీ పంటలను విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం రబీ వేరుశనగ విత్తుతున్న రైతులు ధరణి, నారాయణ, కె-6, కె-7 మరియు కె-8 బోల్డ్, కదిరి అమరావతి, భీమ్ వంటి రకాలను ఎన్నుకొని తప్పనిసరిగా ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ @ 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసి, అరగంట నీడలో ఆరబెట్టి, తరువాత విత్తనానికి టెబుకొనజోల్ 1 గ్రా. (లేదా) మాంకొజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసి, ఎకరాకు 70-80 కిలోల విత్తనాన్ని చదరపు మీటరుకు 44 మొక్కలు ఉండేలా చూసి విత్తుకోవాలి. • 15-20 రోజుల వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి కాండం కుళ్ళు తెగులును వ్యాపింపజేసే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి |
| వరి | • ప్రస్తుతం వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణకు 2 గ్రా. జింకు సల్ఫేట్ మరియు 10 గ్రా. యూరియా/లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రధాన వరి పొలాల్లో నీరు వెలుపలకి పంపిన తరువాత పొడి వాతావరణం వున్న రోజున ఎకరాకు 20 కిలోల యూరియ, 10 కిలోల పోటాష్ చొ.న వెదజల్లుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము మరియు పెసరలో ఆకుమచ్చ మరియు బూడిద తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మాంకోజెబ్ 2.5 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) కార్బండిజెం 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కందిలో శనగ పచ్చ పురుగు ఆశించే అవకాశం వుంది. పురుగు లేత దశలో వున్నప్పుడు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. పురుగు రెండో దశలో వుంటే వీటితో పాటు నువాన్ 0.5 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. పురుగు ఉధృతి అధికంగా వుంటే లార్విన్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| పశుగ్రాసం మేజ్ | • ప్రస్తుత వాతావరణంలో గడ్డి మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా ఎమమెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.బి. 0.4 మి.లీ./లీ. నీటికి (లేక) క్లోరాంత్రినిలిపోల్ 0.4 మి.లీ./లీ. నీటికి చొ.న. సుడులు (లేదా) మొవ్వ లోపలి ఆకులు తడిచేల పిచికారి చేయాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరొథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మావిడి | • గత వారం కురిసిన వర్షాలకు అనేక చోట్ల మామిడి పంటలో పోషక లోపము కనబడే అవకాశం వుంది. నివారణగా రైతులు ఎరువులు వేసుకుని సూక్ష్మ పోషక లోప నివారణగా లీటరు నీటికి 5 గ్రా. జింకు సల్ఫేట్ + 2.5 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ + 2 గ్రా. బోరాక్స్ + 2 గ్రా. కాల్షియమ్ సల్ఫేట్ + 3 గ్రా. మెగ్నిషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలి. |